క్లుప్తంగా

విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలి



దరఖాస్తు తీసుకుంటున్న అధికారులు

కోటపల్లి: విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య సూచించారు. కోటపల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల పరిష్కారవేదికలో వినియోగదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు తమకున్న విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని, విద్యుత్ అక్రమంగా వినియోగించినచో చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు దరఖాస్తులు వచ్చాయని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మెంబర్ టెక్నికల్ అశోక్, మెంబర్ ఫైనాన్స్ కిషన్, ఫోర్త్ మెంబర్ భూమారెడ్డి, డీఈ ఎం.డీ ఖైజర్, ఏడీఈ రవికుమార్, కోటపల్లి ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పల్లవి ఆసుపత్రిలో భుజం అడ్వాన్స్‌డ్ కీ హోల్ సర్జరీ



సర్జరీ అనంతరం రోగితో ఆసుపత్రి వైద్యులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల పట్టణంలోని పల్లవి ఆసుపత్రిలో మంగళవారం అరుదైన అడ్వాన్స్‌డ్ భుజం హోల్ సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరిఖనికి చెందిన 55సంవత్సరాల ఎం.లక్ష్మి, జగిత్యాలకు చెందిన 55ఏళ్ల సాయికృష్ణ, సురేష్ ముగ్గురికి పల్లవి ఆసుపత్రిలో భుజం సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. గత సంవత్సరం నుంచి వివిధ రకాల భుజం సర్జరీలు వందకు పైగా చేసినట్లు చెప్పారు. హైదరాబాద్, బెంగుళూర్ లాంటి మహా నగరాల్లో లభించే అత్యాధునిక పరికరాలతో పల్లవి ఆసుపత్రిలో సర్జరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సాయి శృజ, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

జన్నారం: కులం పేరుతో దూషించిన కానిస్టేబుల్ సురేష్‌ను సస్పెండ్ చేయాలని అంబేద్కర్ సంఘం నాయకుడు బండ దేవేందర్, మాదిగ దండోరా మండల నాయకులు శ్రీపెల్లి జగన్‌మోహన్, శ్రీపెల్లి అంజన్న, లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన శ్రీపెల్లి లక్ష్మణ్‌ను చెరువుల పండుగ సందర్భంగా కులం పేరుతో దూషించి కొట్టిన వ్యక్తి ప్రసాద్‌పై అట్రాసిటీ కేసు నమోదు కాగా ఆ కేసు విషయంలో గ్రామ వీపీవో సురేష్ గ్రామానికి చెందిన పలువురితో కలిసి కులాన్ని కించపరుస్తూ బూతులు మాట్లాడారని తెలిపారు. సమావేశంలో గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, అంజి, రామకృష్ణ ఉన్నారు. ఈ విషయంపై కానిస్టేబుల్ సురేష్‌ను వివరణ కోరగా ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయలేదని తెలిపారు.

బోధకాలుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మంచిర్యాలటౌన్: బోధకాల నిర్మూలనకు కేవలం మూడు రకాల మాత్రలతోనే నిర్మూలన సాధ్యమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది తెలిపారు. జిల్లా కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో మంగళవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో సీహెచ్‌వో రామమూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి గుండేటి నాందేవ్ విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో రాజీవ్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి శ్వేత, పర్యవేక్షకులు అపర్ణ, పాఠశాల ప్రత్యేక అధికారి స్వప్న, ఏఎన్ఎం హేమలత పాల్గొన్నారు.



జన్నారం: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తూ..



చెన్నూర్ ఎంఈవో కార్యాలయం ఎదుట సమ్మె



నెన్నెలలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తూ..

మధ్యాహ్న కార్మికుల సమ్మె

- నిరసన వ్యక్తం చేసిన ఎండీఎం కార్మికులు
- సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు
- ర్యాలీలు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేత



భీమారంలో ప్లేట్లతో హాస్టల్ వెళ్తున్న విద్యార్థులు

భీమారం: మధ్యాహ్నం భోజనం అందించే కార్మికులు సమ్మె చేస్తుండటంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులు భోజనం కోసం ఇబ్బంది పడుతున్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో చదువుకుంటున్న ఎస్సీ సమీకృత వసతి గృహం విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం భోజనం చేసేందుకు ఖాళీ ప్లేట్లు తీసుకొని కిలోమీటర్ దూరంలోని వసతిగృహానికి తరలివెళ్లారు. కొందరు ఇంటి నుంచే టిఫిన్ బాక్స్‌లు తెచ్చుకొని, పాఠశాలలోనే భోజనం చేశారు. హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం పాఠశాలకే భోజనం తెప్పించి పెట్టేందుకు అధికారులను కోరుతున్నామని హెడ్మాస్టర్ వెంకటేశ్ తెలిపారు.

లక్సెట్టిపేట: స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె రెండో రోజుకు చేరింది. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నందునా, వేతనాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి, మధు, మల్లవ్వ, లచ్చవ్వ, సత్తక్క, సునీత పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

చెన్నూర్: ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఎండీ కరీమా అన్నారు. సమస్యల పరిష్కారం కోసం టోకెన్ సమ్మెలో భాగంగా మంగళవారం ఎంఈవో కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. కార్యక్రమంలో గట్టక్క, సమ్మక్క, మల్లక్క, స్వర్గం పోసక్క పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ర్యాలీ

జన్నారం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తీర్చాలని డిమాండ్‌తో చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈవో కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. అనంతరం తహసీల్దార్ కిషన్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ కార్యదర్శి బుచ్చన్న మాట్లాడుతూ.. సంవత్సరాల కాలంగా ప్రభుత్వ పాఠశాలల్లో వంట చేస్తున్న కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

బకాయిలు చెల్లించాలని వినతి

నెన్నెల: మధ్యాహ్న భోజన పథకంలో పని చేసే కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం నెన్నెల మండలంలోని కార్మికులు తహసీల్దార్ భూమేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొద్దని పద్మ, భూకల సులోచన, పల్ల గౌడ్, కంపెల సీతక్క, రామక్కలు పాల్గొన్నారు.

వేమనపల్లి: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వేమనపల్లి మండలంలోని మధ్యాహ్న కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కుబిడె విమల, చల్ల రాజమ్మ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఎంఈఓ తిరుపతిరెడ్డికి సమ్మె నోటీసు ఇచ్చి తమ సమస్యలు పరిష్కరించేంత వరకు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసంఘటిత కార్మికుల సంఘం నాయకుడు భీమేష్ మద్దతు తెలిపారు.

జైపూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మెకు దిగారు. విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.

సమాచారం

నేటి నుంచే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో బుధవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లను నిర్వహించారు. 12, 13, 14తేదీల్లో రాష్ట్రం నుంచి వచ్చే క్రీడాకారులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయగా, బుధవారం ఉదయం 10గంటలకు ప్రభుత్వ విప్ బాల్కసుమన్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి పోటీలను ప్రారంభించనున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

నేడు విద్యాసంస్థల బంద్ పాటించాలి

బెల్లంపల్లి: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిర్వహించనున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌ను సంపూర్ణంగా నిర్వహించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. బెల్లంపల్లి ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో వామపక్ష విద్యార్థిసంఘాల నాయకులు రాజేంద్రప్రసాద్, సాగర్, చరణ్, శ్రీకాంత్, రాజశేఖర్, వంశీ, వెంకటేష్, సాయి గణేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామసభలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని 17గ్రామ పంచాయతీల్లో 12వ తేదీ బుధవారం నుంచి 16వ తేదీ ఆదివారం వరకు ఈజీఎస్ సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అబ్దుల్‌హై మంగళవారం ప్రకటనలో తెలిపారు.

గాంధారి మైసమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

రామకృష్ణాపూర్: బొక్కలగుట్టలోని రాష్ట్రీయ రహదారి పక్కన గల గాంధారి మైసమ్మ ఆలయం వద్ద ఈ నెల 16న నిర్వహించనున్న గాంధారి మైసమ్మ జాతర పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. జాతరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రజలు అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోండి

దండేపల్లి: మంచిర్యాల ఎఫ్‌సీఏ ఫంక్షన్ హాల్లో ఈ నెల 15న హైకోర్టు న్యాయవాది, జాగృతి సెల్ రాష్ట్ర నాయకుడు అక్కల తిరుపతి వర్మ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రచార గోడ పోస్టర్లను తిరుపతివర్మతో కలిసి, మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. 70కంపెనీలు, 4వేల ఉద్యోగాల కోసం నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రథయాత్రను విజయవంతం చేయండి

నస్పూర్: రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను అన్ని శాఖల ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి కాసబోయిన సురేష్ తెలిపారు. నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ భవన ఆవరణలో మంగళవారం ఆయన యూనియన్ జిల్లా అధ్యక్షుడు మేడి శంకర్, ప్రధాన కార్యదర్శి బండ రాజేందర్‌తో కలిసి రథయాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

మంచిర్యాలఅర్బన్: స్థానిక బాయ్స్ హైస్కూల్ ఆవరణలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో చేపట్టిన పాత పెన్షన్ సంకల్ప రథయాత్ర పోస్టర్లను మంగళవారం పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు మేడి శంకర్, రాష్ట్ర సహ అధ్యక్షుడు సత్యనారాయణ, పైడిపల్లి సత్యనారాయణరావు పాల్గొన్నారు.

అడ్మిన్‌లదే పూర్తి బాధ్యత

లక్సెట్టిపేట: అనవసరమైన విషయాలు, అసభ్యకరమైన వార్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రూప్ అడ్మిన్‌లు వాటిపై శ్రద్ధ వహించాలని, పూర్తి బాధ్యత వారిదేనని పేర్కొన్నారు.

ఆదిజాంబవ మహారాజ్ జయంతి

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదిజాంబవ మహారాజ్ జయంతిని మాదిగ జాగృతి నాయకులు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

ఉచిత వైద్య శిబిరం

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని గోదావరి అర్బన్ మల్టీ స్టేట్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంకు పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బ్యాంకు ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలకు వైద్యులు నిఖిల్ రెడ్డి, గైనకాలజిస్టు డాక్టర్ వాణిదేవి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు.

దండేపల్లి: మండలంలోని కన్నెపల్లిలో నీరజ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

పచ్చిరొట్ట ఎరువులపై అవగాహన

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేటలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పచ్చిరొట్ట ఎరువులు జనుము, జీలుగ పంటలను ఏఈవో సాయికృష్ణ సందర్శించారు. పచ్చిరొట్ట ఎరువులతో కలిగే లాభాలను రైతులకు వివరించారు.

అధిక ఫీజులు అరికట్టాలి

మంచిర్యాలఅర్బన్: అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఐటీఐలపై చర్యలు తీసుకోవాలని టీవీయూవీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్నా మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐని మంగళవారం ఆయన సందర్శించారు.

సంక్షిప్త వార్తలు

కోరం లేక సమావేశం వాయిదా

నెన్నెల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది.

మృతుని కుటుంబానికి చేయూత

దండేపల్లి: మండలంలోని కాసిపేటలో ఇటీవల మృతిచెందిన మాదాసు రవీందర్ కుటుంబానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు చేయూతనందించారు. రూ.10వేల నగదు, 50కిలోల బియ్యాన్ని అందించారు.

సన్మానం

జన్నారం: రెండోసారి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైనా పొనకల్‌కు చెందిన దుమల్ల రమేశ్‌ను మంగళవారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.

గల్ఫ్ కార్మికుడికి ఆర్థిక సాయం

జన్నారం: ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లి గుండె సంబంధిత వ్యాధితో స్వగ్రామానికి తిరిగి వచ్చిన జన్నారం మండలం రాంపూర్ గ్రామవాసి గల్ఫ్ కార్మికుడు బుక్య లక్ష్మణ్‌కు గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ సంఘం ఆధ్వర్యంలో పోగు చేసిన రూ.24,400 మంగళవారం గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమన్న చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

కాసిపేట: గతనెల 18వ తేదీ వరకు పట్టాపాసు పుస్తకాలు పొంది, ఇప్పటి వరకు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో రమ్య తెలిపారు.

'ఎమ్మెల్యే అభ్యర్థిని పార్టీ ప్రకటించలేదు'

బెల్లంపల్లి: అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థిని పార్టీ అధిష్టానం ప్రకటించలేదని, కొయ్యల ఏమాజీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాదని బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని బీజేపీ ఏడు మండలాల అధ్యక్షులు ప్రకటించారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌పై ఇంటింట సర్వే

కాసిపేట: మండలంలోని దేవాపూర్‌ను మంగళవారం ఎంపీడీవో ఎంఏ అలీం సందర్శించి ఇంటింటికీ వెళ్లి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ ప్లస్ సర్వే చేస్తూ అవగాహన కల్పించారు.

పరామర్శ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తల్లి శ్యామల గత నెల 30న మరణించారు. శ్యామల ద్వాదశదిన కర్మ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, పలువురు శ్రీహరి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'విజ్ఞానికి తొలి మెట్టు పుస్తకపఠనం'

బెల్లంపల్లి: విజ్ఞానానికి తొలిమెట్టు పుస్తక పఠనమని, రోజువారీగా దినపత్రికలు, రకరకాల పుస్తకాలను పఠనం చేయడం వల్ల సమాజంలో జరుగుతున్న అనేక అంశాలపై ఎంతో అవగాహన కలుగుతుందని బెల్లంపల్లి ఎంఈవో మహేశ్వర్ రెడ్డి అన్నారు. బెల్లంపల్లిలోని సీఓఈలో మంగళవారం పఠనోత్సాహంలో భాగంగా గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా పోలేరమ్మ జాతర



రామకృష్ణాపూర్: పట్టణంలోని ఏజోన్ జీటీ హాస్టల్ సమీపంలో గల పోలేరమ్మ ఆలయం వద్ద మంగళవారం పోలేరమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. రెల్లి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలేరమ్మకు బోనాలు సమర్పించారు. వర్షాలు మంచిగా పడి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ పోలేరమ్మకు మొక్కులు చెల్లించారు.

విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్

మంచిర్యాలఅర్బన్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగం సాంకేతిక వస్తువులు జాగ్రత్త, వాడటం అనే అంశాలపై నిర్వహించిన పోటీల్లో సాయితేజ్ (జెడ్పీబాలుర ఉన్నత పాఠశాల మంచిర్యాల) ప్రథమ బహుమతి, తెలంగాణ మోడల్ స్కూల్ మందమర్రికి చెందిన చిన్నయి ద్వితీయ బహుమతి, జెడ్పీహెచ్ఎస్ దొనబండకు చెందిన జీవన్‌తేజ్ తృతీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విజేతలకు డీఈవో యాదయ్య నగదు పారితోషికం, ప్రశంసాపత్రం అందజేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



పార్క్ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, ఎమ్మెల్యే చిన్నయ్య, తదితరులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఎంపిక చేసిన అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లాంఛనంగా ప్రారంభించారు. 26వార్డు ఫ్లైఓవర్ బ్రిడ్జికి స్ట్రీట్ ఆర్ట్ పెయింటింగ్‌ను, 10వార్డులో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, 11వార్డులో సల్లేజ్ డ్రెయినేజీ, 13వార్డులోని 100పడకల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో చిల్డ్రన్స్‌పార్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పుర ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు పోతరాజుల లీల, కొక్కెర చంద్రశేఖర్, బండి ప్రభాకర్, గెల్లి రాజలింగు, గోసిక రమేష్, గడ్డం అశోక్‌గౌడ్, మున్సిపల్, మెప్మా సిబ్బంది, బీఆర్ఎస్ శ్రేణులు, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



భీమారంలో జాతీయరహదారిపై దిష్టిబొమ్మ దహనం

కోటపల్లి: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణలో రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని చేసిన అహంపూరిత వ్యాఖ్యలపై నిరసనగా పార్‌పల్లి జాతీయ రహదారిపై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సాంబగౌడ్, నాయకులు ఓదెలు, విద్యాసాగర్, గాదెశ్రీనివాస్, పిల్లి సమ్మయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చెన్నూర్: రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ప్రభుత్వ విప్ బాల్కసుమన్ ఆదేశాలనుసారం మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ తిరుపతి, సర్పంచ్‌లు రాకేశ్, బన్నీ, రమేశ్, అంకులు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని సాయిబాబా ఆలయం ఎదుట కోల్‌బెల్ట్ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్, ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

జైపూర్: మండల కేంద్రంతో పాటు, ఇందారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రేవంత్‌రెడ్డి రైతులపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అరవిందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండు తిరుపతి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భీమారం: మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్‌పై చేసిన వాఖ్యలకు నిరసనగా మంగళవారం రాస్తారోకో నిర్వహించి, అనంతరం ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, సర్పంచ్ గద్దె రాంరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

రక్షణతో పని చేయాలి

శ్రీరాంపూర్: రక్షణతో పనిచేయాలని ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు తెలిపారు. ఎస్ఆర్పీ1 గనిపైనా భద్రత–నా బాధ్యత అంశంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఏజెంట్ గోపాల్ సింగ్, గని మేనేజర్ విజయకుమార్, రక్షణ అధికారి రాజేష్, సంక్షేమ అధికారి పాలకుర్తి రాజు పాల్గొన్నారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

శ్రీరాంపూర్: ఉద్యోగులు చాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా డెప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు. ఏరియా వర్క్‌షాప్‌లో ఉద్యోగులకు మంగళవారం బీపీ, షుగర్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

బొగ్గుబాయి వార్తలు

ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌ను నియమించాలి

శ్రీరాంపూర్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ ఏరియా కన్వీనర్ డేగుల ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

ఏఐటీయూసీ షిఫ్ట్ కమిటీల ఎన్నిక

శ్రీరాంపూర్: ఏఐటీయూసీ ఆర్కే 7గని నూతన షిఫ్ట్ కమిటీలను ఎన్నుకున్నారు. గనిపై మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆ యూనియన్ డెప్యూటీ ప్రధానకార్యదర్శులు ఎస్కే బాజీసైదా, కే వీరబద్రయ్య, కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్యలు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె



నెన్నెలలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

లక్సెట్టిపేట/దండేపల్లి/భీమిని/నెన్నెల/కాసిపేట/భీమారం/మందమర్రిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను విరమించబోమని జీపీ కార్మికులు స్పష్టం చేశారు. సమ్మెలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయాల ఎదుట సమ్మె చేశారు. పలు చోట్ల డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు, ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు. రాజకీయ పార్టీల నాయకులు పలువురు వారికి మద్దతు తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జీపీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బెల్లంపల్లి: బెల్లంపల్లి నెంబర్–2 ఇంక్లైన్ ఉన్నత పాఠశాలలో 1993విద్యాసంవత్సరంలో పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనానికి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న పూర్వ విద్యార్థి వంగల శ్రీనివాస్ హాజరై ఆదర్శంగా నిలిచాడు.

స్టేషన్‌లో రైళ్లు ఆపాలని వినతి

మందమర్రిరూరల్: మందమర్రి రైల్వేస్టేషన్‌లో సింగరేణి, రామగిరి ప్యాసింజర్స్, తెలంగాణ, ఆజీనీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరుతూ మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయంలో జీఎంను టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందించారు.

ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

బెల్లంపల్లి: ఉపా చట్టాన్ని బేషరతుగా రద్దు చేయాలని సీపీఐ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఉపా చట్టాన్ని రద్దు చేయాలని నిర్వహించిన రౌండ్‌టేబల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

కు.ని. చేసుకున్న వారికి బహుమతులు

మంచిర్యాలటౌన్: ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకున్న మహిళలకు మంగళవారం బహుమతులు, బ్రెడ్ అందించారు.

వేమనపల్లి: వేమనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం వాడల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు కుటుంబ నియంత్రణ గురించి అవగాహన కల్పించారు.

సన్మానం

మందమర్రిరూరల్: మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో మంగళవారం ఇంజనీర్ డేను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ డీఈ సుమతి, ఏఈ అచ్యుత్‌ను సన్మానించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



సూచనలు చేస్తున్న డీఎల్‌పీవో ఫణిందర్ రావు

తాండూర్: గ్రామంలో చెత్తాచెదారం లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డీఎల్‌పీవో ఫణింధర్‌రావు సూచించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలన్నారు. పలు సూచనలు, సలహాలు చేశారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

వేమనపల్లి: సైబర్ నేరగాళ్ల వలలో పడకూడదని నీల్వాయి ఎస్సై సుబ్బారావు అన్నారు. వేమనపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 100డయల్, పీఓసీఎస్ఓ చట్టం గురించి వివరించారు.